మురుగుతో ప్రజల అవస్థలు

- అసంపూర్తిగా అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ
- పద్మనగర్ కాలనీలో ప్రైవేట్ ప్లాట్లలో నిలిచిన మురుగు
- పట్టించుకోని ప్రజారోగ్యశాఖ




నల్లగొండ పట్టణంలోని పద్మనగర్ కాలనీలో ఖాళీ ప్లాట్లల్లో నిలిచిన మురుగు

నల్లగొండ టూటౌన్ : అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని అసంపూర్తిగా నిర్మించడం వల్ల హైదరాబాద్ రోడ్డులో గల పద్మనగర్ కాలనీలో మురుగు నిలిచి తీవ్ర దుర్వాసన వస్తోంది. ఐదారు వార్డులకు సంబంధించిన మురుగు వచ్చి ఇక్కడ నిలుస్తుండడంతో కాలనీ ప్రజలు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఐదారేళ్లుగా కాలనీలో మురుగు నిలుస్తున్నప్పటికీ మురుగు కిందికి పారేలా ప్రజారోగ్య శాఖ చర్యలు తీసుకోవడం లేదు. మురుగు నిలిచే పక్కనే రైల్వే ట్రాక్ ఉండడం కూడా ఓ కారణం అని అధికారులు చెబుతున్నా.. మురుగు సమస్య తీర్చకుండా ఏళ్లుగా కాలం వెళ్లబుచ్చడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీనగర్ కాలనీ, రాక్‌హిల్స్ కాలనీ, మీర్‌బాగ్‌కాలనీ, వీటీ కాలనీ, వివేకానందనగర్, యాటకన్నారెడ్డి కాలనీ తదితర ప్రాంతాల నుంచి మురుగు ఈ కాలనీ మీదుగా కిందికి తీసుకెళ్లాల్సి ఉంది. కానీ సంబంధిత అధికారులు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు ఇక్కడి వరకే పూర్తి చేశారు. దాంతో పై కాలనీల నుంచి వస్తున్న మురుగు నీరంతా ఇక్కడే చేరి మురుగు కూపంగా మారింది. పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా కచ్చ కాల్వ ఏర్పాటు చేసి మురుగు నీటిని కిందికి తీసుకుపోయే అవకాశం ఉన్నా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

ప్లాట్ల యజమానుల ఆందోళన..

పైసా, పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకోవడానికి ప్లాటు కొనుక్కుంటే మున్సిపాలిటీ మురుగంతా తమ ప్లాట్లతో నిలిచి మురుగుకూపంగా మారిందని ప్లాట్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము గూడు కట్టుకోవాలకుంటున్నా ఈ మురుగు కూపం కారణంగా అద్దె ఇంట్లోనే కాలం వెళ్లదీస్తున్నామని వాపోతున్నారు. మురుగు ఏళ్లుగా నిల్వ ఉంటుండడంతో పాములు, తేళ్లు, కప్పలు, పందుల సమస్యతో నానా అవస్థలు పడుతున్నామని సమీప నివాసాలవారు ఆందోళన చెందుతున్నారు. మురుగు నుంచి వచ్చే తీవ్ర దుర్వాసన భరించలేకపోతున్నామని, వెంటనే మురుగు కిందకి పంపించే ఏర్పాట్లు చేయాలని వేడుకుంటున్నారు. తమ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి

మురుగు వచ్చి ప్లాట్లలో చేరడం వల్ల ఇల్లు కట్టుకోలేకపోతున్నాం. 20 మందికి పైగా పేదవాళ్లము ప్లాట్లు కొనుగోలు చేస్తే మురుగు కూపంగా మార్చేశారు. మురుగు రాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.



– చేపూరి శ్రీనివాస్ స్థానికుడు

పాములు, తేళ్లు వస్తున్నాయి

మురుగు కూపం నుంచి కప్పలు, పాములు, తేళ్లు వస్తున్నాయి. పిల్లలు బయటికి రావాలంటేనే భయపడాల్సి వస్తుంది. మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. మా సమస్య చాలా తీవ్రంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు.



–కర్నాటి చంద్రకళ, స్థానికురాలు

క్లుప్తంగా

నేడు బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం

నల్లగొండ టూటౌన్ : బీజేపీ నల్లగొండ పట్టణ కార్యవర్గ సమావేశం గురువారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పంట చేల పరిశీలన

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని వరి పంట పొలాలను బుధవారం వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత తగ్గడంతో వరిలో తెగుళ్ల తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, ఏఈఓ కృష్ణకుమారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక



నియామక పత్రాన్ని అందజేస్తున్న బుద్ధుడు

చిట్యాల : మండలంలోని ఎలికట్టె గ్రామంలో బీజేపీ బూత్ కమిటీలను బుధవారం పార్టీ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. 89వ బూత్ అధ్యక్షుడిగా చర్లపల్లి లింగస్వామి, 90వ బూత్ అధ్యక్షుడిగా గుడిపాటి సందీప్‌తోపాటు బూత్ కమిటీలో 22 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి బుద్ధుడు నియామక పత్రాలు అందజేశారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు పులుగు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శివగోని దేవానంద్‌గౌడ్, గొలనుగొండ మదన్‌మోహన్, అంజయ్య, నరేష్, నవీన్, శ్రీను, అనసూర్య, వెంకన్న పాల్గొన్నారు.

వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షుల నియామకం



ఇన్‌చార్జ్ శోభకు నియామకపత్రాలు అందజేస్తున్న పిట్ట రాంరెడ్డి

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలో ఆరు మండలాల వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షులను బుధవారం ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శోభ ప్రకటించారు. బల్కూరి మహిందర్ (రామన్నపేట), ఈ.మహిందర్(చిట్యాల), పనస మురళి (నార్కట్‌పల్లి), పెద్ది సైదులు(కట్టంగూరు),ఎం.నర్సింహ(నకిరేకల్), లక్ష్మణ్ గౌడ్ (కేతేపల్లి)లు నియామకమయ్యారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

కట్టంగూర్ : మండలంలోని రైతులు యాసంగిలో సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. క్లస్టర్ రైతు వేదికలో రైతులు సర్వే నంబర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పంట సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

టీఎన్‌జీఓ నేతలకు సన్మానం



రాష్ట్ర నేతలను సన్మానిస్తున్న జిల్లా నాయకులు

నల్లగొండ టౌన్ : ఉద్యోగుల సమస్యలను సీఎం కేసీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయగంటి ప్రతాప్‌లను బుధవారం హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓ భవన్‌లో జిల్లా ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకశాతం కాంట్రిబ్యూషన్‌తో సంపూర్ణ స్థాయి హెల్త్ కార్డులను మంజూరు చేస్తామని, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయన్నారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల మురళి, మేడి జయరావు, శ్రీనివాసరావు, కత్తుల మనోజ్, ప్రదీప్ పాల్గొన్నారు.

నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నల్లగొండ టౌన్ : రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ సముద్రాల వేణుగోపాలచార్యులును బుధవారం హైదరాబాద్‌లో దైవజ్ఞశర్మ, అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లా వేణుగోపాలరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పులిజాల యాదగిరిరావు, రంగరాజు శ్రీనివాస్‌రావు, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రూ.పది లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులకు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లాజర్, సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, ఏఎంసీ డైరెక్టర్ పర్నే నరేందర్‌రెడ్డి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి రాజు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నర్రా శ్రీకాంత్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి నర్రా భిక్షంరెడ్డి పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ఎస్‌ఆర్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

రామగిరి(నల్లగొండ) : జేఈఈ మెయిన్స్ 2023 మొదటి సెషన్ ఫలితాల్లో నల్లగొండ ఎస్‌ఆర్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించినట్లు జిల్లా జోనల్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన ఆర్.దత్తునాయక్ 94.79, భరత్ 92.84, శేఖర్ 90.08, మణిదీప్ 88.22, స్ఫూర్తి 82.43, సాయి 81.95 శాతం మార్కులు సాధించారని అన్నారు. కళాశాల స్థాపించిన రెండో సంవత్సరంలోనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జోనల్ ఇన్‌చార్జ్ సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, అరుణ్‌కుమార్, కమలాకర్, ఏఓ సరితారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు సర్వే ప్రారంభం

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో మునుగోడు చౌరస్తా నుంచి అమ్మనబోలు చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.32 కోట్లు మంజూరు చేయించారు. ఆ నిధులుతో విస్తరణ పనులు చేపట్టేందుకు బుధవారం ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సర్వే పనులు ప్రారంభించారు. 3.2 కిలో మీటర్లు రోడ్డు విస్తరణ జరగనున్నట్లు అధికారులు తెలిపారు. ఫోర్ వే, డివైడర్, రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.

పశు వైద్యశిబిరం

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 35 గేదెలకు చికిత్స చేసి 68 లేగదూడలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన బ్రుహసెల్లాసిస్ టీకాలు వేశామని పశు వైద్యాధికారి భీక్యా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ దెందె యాదగిరి, ఎంపీటీసీ ఎడ్ల రాములు, నర్సింహారెడ్డి, అంతిరెడ్డి, గోపాల మిత్ర చెరుకు శ్రీనివాస్, సైదులు ఉన్నారు.

చిట్యాల : పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల, ఉరుమడ్ల పశువైద్యాధికారులు జిల్లా అమరేందర్, వెంకన్న కోరారు. మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలో బుధవారం పశు వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గేదెలకు బ్రూసెల్లెసిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి సంవత్సరంలోపు పశువులకు, గేదెలకు బ్రూసెల్లోసిస్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాల కేంద్రం చైర్మన్ పజ్జూరి అజయ్‌కుమార్‌రెడ్డి, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

ఉర్సులో అన్నదానం



అన్నదానం చేస్తున్న కొడాల అల్వాల్ రెడ్డి

మర్రిగూడ : మండలంలోని కొండూరు హజ్రత్ సయ్యద్ సలీమ్ సలార్ జంగ్ బాబా ఖాద్రి ఉర్సు 7వ ఉత్సవాల్లో బుధవారం కేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ సోదరులు కొడాల వెంకట్‌రెడ్డి, కొడాల అల్వాల్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి ప్రతి ఏడాది అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఉర్సు కమిటీ సభ్యులు వారికి శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంభం నర్సమ్మమాధవరెడ్డి, సాల్‌జాన్, ఖదీర్, సలీం, చాంద్‌పాషా, జహంగీర్, గౌస్, షరీఫ్, సలార్, సైదులు, వీరేశం, నగేష్, మల్లేష్, రాజు, ముత్యం, వేణు, కృష్ణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కట్టంగూర్ : మండల పరిధిలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన గడగోజు పార్వతమ్మకు రూ.22వేలు, మండల వెంకటయ్యకు రూ. 60వేలు, నూలక శోభకు రూ.43వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లపు రమేష్, గద్దగూటి ఆంజనేయులు కన్నెబోయిన నర్సింహ, పున్నంరాజు సత్యనారాయణ, గడగోజు పరమేష, కడారి వెంకన్న, లింగస్వామి ఉన్నారు.

బెంచీల బహూకరణ

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని సదరం క్యాంపునకు బుధవారం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు బహూకరించిన సిమెంట్ బెంచీలను మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు సాయిశ్రీ సందీప్, గోగుల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాత్రు, నారాయణరెడ్డి, రంగయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, సంతోష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వాసుదేవ్, గజవెల్లి సత్యం, జె.పుల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.



బెంచీలను బహూకరిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

పాఠశాల విద్యార్థులకు దాతల చేయూత



గట్టుప్పల మండలం నామాపురంలో సైకిళ్లు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు పది వేల రూపాయల విలువ గల క్రీడా వస్తువులను బుధవారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆదర్శ ప్రతినిధులు అందజేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ ప్రతినిధులు పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కోసం పదిహేను వేల రూపాయలు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్ప నర్సింహ, హెచ్‌ఎం నర్సింగరావు, క్లబ్ గవర్నర్ మోహన్‌రావు, క్లబ్ అధ్యక్షుడు పొలిశెట్టి యాదయ్య, ప్రధానకార్యదర్శి నర్సాజీ, ఉపాధ్యక్షుడు పెండ్యాల రమేష్, ప్రభాకర్‌రావు, చెరుకు నర్సింహ, జయరాం, బండ సాగర్‌రెడ్డి, రవీందర్‌రావు పాల్గొన్నారు.



చిట్యాల : క్రీడా వస్తువులు అందిస్తున్న క్లబ్ సభ్యులు

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల పరిధిలోని నామాపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కొట్టాల, ఇందుర్తికి చెందిన పదిమంది బాలికలకు లక్షా ఇరవై వేల రూపాలయ విలువగల సైకిల్స్‌ను బుధవారం ప్రవాస భారతీయ ఫౌండేషన్ చైర్మన్ దేవినేని లక్ష్మి, భారతీయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రమేష్‌సాగర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహస్ర వేదిక్ సేవా సమితి అధ్యక్షుడు అరుణ్ సాగర్ అభ్యర్థన మేరకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. 10/10 సాధించిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరంలోపు ల్యాప్‌ట్యాప్‌లను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకుంట్ల సుభాష్, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, పాఠశాల చైర్మన్ శ్రీశైలం, నామాపురం మాజీ సర్పంచ్ సంపత్, వసంత లక్ష్మి, ఉన్నారు.

రైతు బంధు నిధులు విడుదల చేయాలి



పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : జిల్లాలో మిగిలిపోయిన రైతులకు రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి హైదరాబాద్‌లో జిల్లా సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 4,70,636 మంది రైతులకు రూ.555.78 కోట్లు ఖాతాల్లో జమ అయ్యాయని, ఇంకా మిగిలిన 8 వేల మంది రైతులకు రూ. 39 కోట్లు జమ కావాల్సి ఉందన్నారు. మిగిలిన రైతులకు రైతుబంధు డబ్బులను జమచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పాదరి సంజీవరెడ్డి, పులి జయదీప్‌బాబు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శాలిగౌరారం : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ కంటివైద్య నిపుణుడు ఫణికుమార్ ఆధ్వర్యంలో 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాలిగౌరారం అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, ప్రతినిధులు చామల మహేందర్‌రెడ్డి, దామెర్ల శ్రీనివాస్, రామడుగు వెంకటరామశర్మ, బల్లెం ప్రణయ్, బచ్చు ఆంజనేయులు, చిరబోయిన శ్రీనివాసులు, రమేశ్, గుండ్ల రామ్మూర్తి, గుండు శంకర్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై కారు బోల్తా

కేతేపల్లి : అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి జాతీయ రహదారిపై బోల్తాకొట్టింది. కేతేపల్లి మండలంలోని ఇనుపాముల శివారులో బుధవారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన ముగ్గురు వ్యక్తులు బుధవారం కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో మండలంలోని ఇనుపాముల సమీపంలో గల మల్లన్నగుట్ట వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను తాకి బోల్తాకొట్టింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సత్యనారాయణ, నాగభూషణం, కృష్ణమోహన్ సురక్షితంగా ప్రమాదం నుంచి బయట పడ్డారు. పల్టీకొట్టిన కారును స్థానికుల సహాయంలో పక్కకు తొలగించారు. ముగ్గురు వ్యక్తులు అదే కారులో హైదరాబాద్‌కు వెళ్లిపోయారు.

13న హైవే దిగ్బంధం

కేతేపల్లి : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 13న చేపట్టబోయే జాతీయ రహదారి దిగ్బంధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరు సోమన్నమాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కొర్లపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

నాణ్యమైన భోజనం అందించాలని వినతి

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు భోజనాన్ని నాణ్యతాప్రమాణాలతో పాటు మెనూ ప్రకారం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవన్‌కుమార్ బుధవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భోజనాలను పరిశీలించారు. భోజన కాంట్రాక్టర్ నాణ్యమైన భోజనం అందించకుండా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రోగుల వెంట వచ్చేవారికి కూడా నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదెపాక రమేష్, ముండ్ల ముత్యాలు, జి.పందరి తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి



చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

చండూరు : రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం అన్నారు. బుధవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో బీజేపీ మున్సిపల్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు శక్తి కేంద్రాల పరిధిలో కార్నర్ మీటింగ్స్, బూత్ కమిటీల ప్రక్షాళన నిర్వహించాలన్నారు. ముందుగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ దర్శనం వేణుకుమార్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ గుంటి వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల వెంకన్న, కొత్తపాటి సతీష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తడకమళ్ళ శ్రీధర్, పందుల సత్యంగౌడ్, పేర్ల గణేష్, యువమోర్చా మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, మాదగోని స్వామిగౌడ్, పార్టీ ఉపాధ్యక్షుడు భూతరాజు స్వామి, పులకరం నాగరాజు, తిరందాసు సుధాశ్రీను, కోశాధికారి కొత్త అంజిబాబు, కార్యదర్శులు మన్నెం ప్రవీణ్, కారింగు విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

శాసన సభను సందర్శించిన ఎన్జీ విద్యార్థులు



శాసన మండలి వద్ద ఎన్జీ కళాశాల విద్యార్థులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ ఎన్జీ కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బీఏ విద్యార్థులు రాష్ట్ర శాసన సభ, శాసన మండలి ప్రత్యక్ష సమావేశాలను బుధవారం వీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ మాట్లాడుతూ ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా విద్యార్థులు అకడమిక్ అంశాలతోపాటు శాసన వ్యవస్థ, భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడానికి శాసన సభ, శాసన మండలి ప్రత్యక్ష సమావేశాలను వీక్షించేలా ఏర్పాటుచేశామన్నారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యాదగిరిరెడ్డి, వేణు, దీపిక, మల్లేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

నాంపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని రేఖ్యతండాలో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాందుపాష, సంజీవ, గిరి, శ్రీను, రామస్వామి తదితరులు ఉన్నారు. బైక్ ర్యాలీలో ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పలువురు కార్యకర్తలు వాపోయారు.

యాదవ సంఘం నాయకుల ముందస్తు అరెస్టు



పోలీసుల అదుపులో నాయకులు

కేతేపల్లి : యాదవుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చల్లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న మండలంలోని యాదవ సంఘం నాయకులను బుధవారం కేతేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో జటంగి వెంకటనర్సయ్యయాదవ్, బయ్యు ముత్తయ్య, జటంగి మల్లయ్య తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులు తగదు

చిట్యాల : యాదవుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యాదవులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం తగదని జాతీయ యాదవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. చిట్యాలలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీవాల పెంపకందారులకు పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. బంజరు భూములను జీవాల పెంపకందారులకు కేటాయించాలన్నారు. సబ్సిడీ గొర్రెలను వెంటనే యాదవులకు పంపిణీ చేయాలన్నారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య, సంఘం నాయకులు బిట్టు ముత్తయ్యయాదవ్, ఎడ్ల మహాలింగంయాదవ్, అశోక్ యాదవ్ తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



స్టడీ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్

మర్రిగూడ : విద్యార్థుల విద్యాభివృద్ధికి పీఆర్‌ఆర్ ఫౌండేషన్ పాండురంగారావు తోడ్పాటు అందించడం అభినందనీయమని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో స్టడీ మెటీరియల్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ స్టడీ మెటీరియల్‌ను నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ హైస్కూళ్లు, మోడల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు అందజేయనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు, మర్రిగూడ మండలానికి చెందిన చల్లం పాండురంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గండికోట రాజేష్, సోమ జ్యోతిప్రవళిక, ప్రణీత, అజయ్ పాల్గొన్నారు.

వైఆర్‌పీ ఫౌండేషన్ వితరణ



వస్తువులు అందజేస్తున్న యమా దయాకర్

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామానికి చెందిన జంపాల గోపాల్ కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నాడు. అతడికి వైఆర్‌పీ ఫౌండేషన్ జిల్లా ఆర్గనైజర్ యమా దయాకర్ మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెడిశెట్టి ఉమాశంకర్, ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం మండల అధ్యక్షుడు కలకుంట్ల రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నాంపల్లి : కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం ఆర్‌బీఎస్‌కే(రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమ్) ఆధ్వర్యంలో 110మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కౌమార బాలికలకు సాధారణ రక్తహీనతకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ విజయశ్రీ, డాక్టర్ కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, శ్యామల, స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.